RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి01 పేజీలు08 ఆదివారం 15 జూన్ 2025

## ఇండ్ల నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితం

మన సాక్షి గొంతుక డెస్క్ తాజాగా ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఒక్కో లబ్ధిదారుడికి 8 ట్రాక్టర్ల ఉచిత ఇసుక అందించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక వీడియో విడుదల చేశారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం విడతల వారీగా 5 లక్షల రూపాయలు సహాయం చేస్తోందని చెప్పుకొచ్చారు. ఇళ్ల నిర్మాణం కోసం 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తోందని చెప్పుకొచ్చారు.



## నీట్ ఫలితాలు విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్ నీట్ యూజీ 2025 ఫలితాలు విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాలకు మే 4న నిర్వహించిన పరీక్షల నిర్వహించగా తాజాగా రిజల్ట్స్ విడుదల చేశారు.ఇక ఈ ఏడాది 22.7 లక్షలకు పైగా అభ్యర్థులు నీట్ యూజీ పరీక్షలకు హాజరయ్యారు. తెలంగాణలో 190 కేంద్రాల్లో 72,507 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రంలో 33 ప్రభుత్వ, రెండు డీమ్డ్ యూనివర్సిటీలతో కలిపి 29 ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో మొత్తం 8,515 ఎంబీబీఎస్ సీట్లుండగా... అందులో 400 వరకు డీమ్డ్ యూనివర్సిటీల్లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్షకు 20.8 లక్షల మంది హాజరయ్యారు. గతేడాది ఆ సంఖ్య 23.33 లక్షలుగా ఉంది. ఈ ఏడాది దరఖాస్తు చేసిన వారిలో 91.4 శాతం మంది పరీక్ష రాసినట్లు కేంద్రం వెల్లడించింది.



# బనకచర్ల పేరుతో ఏపీ దోపిడీ.

మన సాక్షి గొంతుక డెస్క్ కృష్ణా జలాల్లో జల దోపిడి జరిగినట్లుగా గోదావరి జలాలను బనకచర్ల ద్వారా ఏపీ దోపిడీ చేస్తుందని.. సీఎం రేవంత్, ఉత్తం కుమార్‌రెడ్డి మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.కేటీఆర్‌పై, బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టడంలో బిజీగా ఉన్నారని.. ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప.. ఇరిగేషన్‌పై దృష్టి లేదని.. రాష్ట్ర ప్రయోజనాలను పదవుల కోసం తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ చేస్తున్న జల దోపిడి- కాంగ్రెస్ మౌనం' అన్న అంశంపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే.. సీఎం, మంత్రులు మౌనం వెనుక ఉన్న కారణం ఏంటని ప్రశ్నించారు




## కళ్లల్లో ఆనందం చూస్తున్నాం'..



మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న తల్లికి వందనం పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తల్లికి వందనం అమలు చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఒకరిని చదివించి, ఇంకొకరిని పనికి పంపాలి అనేది వైసీపీ విధానమని మంత్రి లోకేష్ ఆరోపించారు. కానీ, 'ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకోవాలి' అనేది ప్రజా ప్రభుత్వం నినాదం అని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని తల్లుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం అని మంత్రి లోకేష్ తెలిపారు. తమకు తల్లికి వందనం డబ్బులు జమ అయ్యాయంటూ తల్లిదండ్రులు చెబుతున్న వీడియోను మంత్రి లోకేష్ ట్విట్టర్ వేదికగా విడుదల చేశారు.

## వచ్చే పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి

మన సాక్షి గొంతుక డెస్క్ వచ్చే పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను గెలిచి సత్తా చాటాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పని చేసే ప్రతి కార్యకర్తకూ పదవులు వస్తాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేస్తే, దాన్ని చూసి దేశంలో మోదీ కుల గణన చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. తాను జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నానని, జిల్లా, మండలంలో రహదారులకు అత్యధిక నిధులు తెచ్చానని గుర్తు చేశారు. తాను నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



## జీరో కరెప్షన్ ఏపీ' ప్రధాన లక్ష్యం

మన సాక్షి గొంతుక డెస్క్ జీరో కరప్షన్ ఏపీ'నే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరు, ఎక్కడ అవినీతికి పాల్పడినా సహించేది లేదన్నారు. అవినీతి ఆరోపణలు రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఏడాది పాలనపైన, పథకాల అమలు తీరు మీద ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అత్యధిక స్థాయిలో ఏడాది కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి స్థాయిలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. వర్క్ ఫ్రమ్ హెూమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు.



## రక్తదానం చేస్తున్న ప్రాణదాత..

### ఎందరికో ఆదర్శనీయుడు.. కత్తుల నాగరాజు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 14 హైదరాబాద్ సాటి మనిషికి అందించే సాహయం ఏదైనా గొప్పదే అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సహాయం అయితే దాని విలువ మరింత పెరుగుతుంది. రక్తదానం కూడా అలాంటి సహాయం ఇది అనేక మంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుంది. దీని వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. శనివారం రక్తదాన దినోత్సవం సందర్భంగా ఎందరికో రక్తదానం చేస్తూ తన తోటి స్నేహితులను కూడా చేపిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడిన కత్తుల నాగరాజు స్మాల్ కంపెనీ నడుకుంటూ ఎంతోమంది అభాగ్యులకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాడు. ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్న వారికి రక్తం అందక చనిపోతున్న ఈ రోజుల్లో నేనున్నా అంటూ ఫోన్ చేయగానే స్పందిస్తూ తను ఇప్పటికే 20 సార్లు రక్తదానం చేసి తన స్నేహితులను సైతం రక్తదానంలో ముందుండి ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేపిస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వ్యక్తి కత్తుల నాగరాజు ఇటువంటి వ్యక్తులను ప్రభుత్వం అధికారులు గుర్తించి ప్రోత్సహించి ప్రోత్సాహకాలు అందిస్తే చాలా బాగుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## బోనకల్ మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం



మనస్సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్నెలలో నాలుగు సార్లు పైపులైన్ల లీకేజీలు.. తాత్కాలికంగా పనులు కనీసం మూడు ల నుండి నాలుగు రోజులు లీకేజీ పనులుకనీసం గ్రామాల్లో చేతిపంపులు కూడా లేని పరిస్థితి కలకోట బ్రాహ్మణపల్లి రాయన్నపేట, పలు గ్రామాలలో దారుణమైన పరిస్థితి ఏర్పడింది కనీసం పంచాయితీ అధికారులైన వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారుబోనకల్ మండలంలో మిషన్ భగీరథ అధికారులకు నిర్లక్ష్యం కారణంగా బోనకల్లు మండలంలో పలు గ్రామాలకు నీటి సరఫరా అంతరాయం.... ఏదైనా లీకేజీ అయితే కనీసం మూడు రోజుల నుంచి నాలుగు రోజులు లీకేజీ పనులు చేస్తున్న కార్మికులు ఏమైనా అడిగితే జె.సి.బి లేదు అని చెప్పేసి నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న కార్మికులు తద్వారా పలు గ్రామాలకు నీటి సరఫరా అంతరాయం జరుగుతుంది కొన్ని గ్రామాలలో కలకోట బ్రాహ్మణపల్లి రాయన్నపేట పలు గ్రామాలలో నీటి సరఫరా కి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న ప్రజలు కనీసం చేతిపంపులు కూడా లేని పరిస్థితి ఏర్పడింది కనీసం పంచాయితీ అధికారులైన వాటర్ ట్యాంక్ ద్వారా నైనా నీటిని సరఫరా చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు దయచేసి బోనకల్లు మండల పై అధికారులు స్పందించి లీకేజీ పనులు త్వరగా పూర్తిచేసి నీటి సరఫరా త్వరగా అందించాలని పలు గ్రామాల ప్రజలు మిషన్ భగీరథ అధికారులను కోరుకుంటున్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదు.. మాజీ మంత్రి హరీష్ రావు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 14 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలనే ఆలోచన చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ పై మాజీ మంత్రి హరీష్ రావు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే మన కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే చిత్తశుద్ధి ఆలోచన ఏమాత్రం లేదని కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించకపోవడానికి బనకచర్ల అలాగే ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్రలో ఉందని బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని హరీష్ రావు ప్రశ్నించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తుత్తి మాటలు తప్ప నిజాలు మాట్లాడలేరని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదని దీనిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. కేటీఆర్ ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపై ప్రభుత్వానికి ధ్యాస ఉందని అంతేకానీ రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్ర ప్రజల బాగోగులు పట్ల శ్రద్ధ చూపని ప్రభుత్వాన్ని ప్రజలందరూ నిలదీయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

## రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ యువసేన కమిటీలు...

### కేటీఆర్ యువసేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 14 హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 నుండి రంగారెడ్డి జిల్లాలో ప్రతి మండలాల్లో కేటీఆర్ యువసేన కమిటీలు వేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయకుమార్ మీడియాకు తెలిపారు. భారతీయ రాష్ట్ర సమితి చెందిన నాయకులు యువకులు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని కమిటీలలో సహకరించాలని ఆయన అన్నారు బిఆర్ఎస్ పార్టీలోనే యువతకు అండ దండ భవిష్యత్తు ఉంటుందని రాబోయే రోజుల్లో మరింత బలంతో ముందుకు సాగాలని మండలాలకు వచ్చే ముందు రెండు రోజుల ముందు జిల్లా కమిటీకి తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క మండలంకు సమయం కేటాయించి కమిటీలు వేసి అక్కడున్న సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి పరిష్కరించడం ధ్యేయంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు పోతామని ఆయన అన్నారు. ప్రతిరోజు మూడు మండలాలకు కమిటీ వేయడం జరుగుతుందని దీనిని భారతీయ రాష్ట్ర సమితి నాయకులు యువకులు, కార్యకర్తలు గమనించాలని జి విజయకుమార్ తెలిపారు.

## శంకర్‌పల్లిలో 11 బైకులను దొంగతనం చేసిన బైకు దొంగలు ఇద్దరు అరెస్ట్







మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి బైకుల దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నార్సింగి ఏసిపి వెంకటరమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని బిడియల్ రోడ్డు పక్కన గల డబల్ బెడ్ రూమ్ లలో శ్రీనివాస్ అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. శంకర్‌పల్లిలో నాలుగు, అత్తాపూర్ లో రెండు, మెహిదీపట్నంలో ఒకటి, గుడిమల్కాపూర్ లో రెండు, నార్సింగ్ లో రెండు, మొత్తం 11 బైకులను దొంగతనం చేశాడు. శ్రీనివాస్ ఆర్టీఏ కు సంబంధించిన ఎం - వాలెట్ అనే యాప్ ను ఉపయోగించి, పార్కింగ్ లో పార్కు చేసిన ఏదైనా ఒక కలర్ బైక్ ఫోటోను తీసుకుని సేవ్ చేసుకునేవాడు. అనంతరం యాప్ లో ఆర్ సి డౌన్ లోడ్ కొరకు నాలుగు డిజిట్స్ నెంబర్ అడగగా ఫోటో తీసిన బైక్ నెంబర్ ను ఎంటర్ చేసేవాడు. ఆర్ సి డౌన్ లోడ్ అవ్వగానే ప్రింట్ తీసుకొని దొంగ పత్రాలను సృష్టించేవాడు. శ్రీనివాస్ స్నేహితుడు నాగరాజు ద్వారా బైకులను దొంగ పత్రాలతో ఇతరులను నమ్మించి, మోసం చేసి విక్రయించేవాడు. నిన్న శుక్రవారం రాత్రి సీఐ శ్రీనివాస్ గౌడ్ చేపట్టిన తనిఖీల్లో బైకు దొంగలను పట్టణ శివారులో అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. మిస్సింగ్ అయిన బైకుల ఏరియా పోలీస్ స్టేషన్ లకు శంకర్‌పల్లి పోలీసులు సమాచారం అందజేశారు. పదిహేను రోజులుగా శ్రమించి, కష్టపడి బైకు దొంగలను సీఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టుకున్న ముగ్గురు కానిస్టేబుల్ లను ఏసీపీ అభినందించారు. సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతికి ఈ క్రైమ్ న్యూస్ ను తెలియజేసి, పోలీసు సిబ్బందికి రివార్డ్స్ లను ప్రకటించడం జరుగుతుందని ఏసీపీ పేర్కొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం మెగా రక్తదాన శిభిరం




మన సాక్షి గొంతుక/ న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్ ఎన్ఎస్ యుఐ యువజన కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ సహకారంతోఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం బోనకల్మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు సోషల్ మీడియా కోఆర్డినేటర్ లకు గ్రామ శాఖ అధ్యక్షులకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు కార్యకర్తలకు సానుభూతి పరులకు ముఖ్య గమనిక మన బోనకల్ మండల కేంద్రంలో ప్రియతమ నాయకులు జనహృదయనేత అపర భగీరథుడు మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది,కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు నిర్వహించే ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం.స్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనకల్గాలి దుర్గారావుమండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోనకల్.

## కాజిపల్లి లో టిప్పర్ డ్రైవర్ సజీవ దహనం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 14 హైదరాబాద్ నగర్ శివారులోని పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లిలో శనివారం ఉదయం కంకర ను అన్ లోడ్ చేస్తూ ఉండగా టిప్పర్ కు హై టెన్షన్ కరెంటు వైర్లు తగిలి మంటలు చెలరేగాయి. ఈ సంఘటనలో టిప్పర్ డ్రైవర్ సజీవ దానం అయ్యా డు. హైడ్రాలిక్ కు హై టెన్షన్ కరెంట్ వైర్లు తగలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయమై సమాచారం అందుకున్న బొల్లారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని. పవర్ సప్లై ఆఫ్ చేసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం చనిపోయిన డ్రైవర్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బొల్లారం పోలీసులు తెలిపారు.

## చిలుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు








మన సాక్షి గొంతుక /న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిడమామనూరి వంశీ ఆధ్వర్యంలోమన ప్రియతమ నేత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో చిలుకూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించి నవ యువ నాయకుడు నిడమానూరు వంశీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు కు ఆకర్షితులై ఇతర పార్టీలు నుండి చిలుకూరు గ్రామంలో భారీ చేరికలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అంటే పేదలకు కావలసిన సన్న బియ్యం ఉచిత కరెంటు ఉచిత బస్సు ప్రయాణం అలాగే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లు రైతులు బాధలు చూసి ఆనాడు బ్యాంకులో తీసుకున్న రుణం కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలను చూసి ఏదైతే ఎలక్షన్స్ ముందు ఇచ్చిన హామీని రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేయగానే చేసి చూపించి రైతు రుణమాఫీ చేసిందిఈ విధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరేమని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్ చిలుకూరు గ్రామ మాజీ సర్పంచ్ నిడమామనూరి సంధ్య చిలుకూరి గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ ఖమ్మంపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వ వెంకయ్య బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు ఆవుల కిరణ్ ఖమ్మంపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాసరావు అంగడాల భాస్కరరావు జవ్వాది రాకేష్ పలిశెట్టి రాజా బంక మధుబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు కలెక్టర్ గా పని చేయడం గౌరవంగా భావిస్తాను.. కలెక్టర్ హరి చందన..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 14 హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హరి చందన తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఓ పోస్ట్ చేశారు. ఇది మన హైదరాబాద్ మళ్లీ ఇక్కడ కలెక్టర్ గా సేవ చేయడం గౌరవంగా అదృష్టంగా భావిస్తున్నానని పౌరులు అధికారులతో కలిసి హైదరాబాద్ నగర అభివృద్ధికి కృషి చేయాలని ఎదురుచూస్తున్నానంటూ ట్వీట్ చేశారు. హైదరాబాద్ సిటీలో చదువుకున్న హరిచందన జిహెచ్ఎంసి లో గతంలో పనిచేశారు మళ్లీ తిరిగి హైదరాబాద్ కలెక్టర్ గా రావడంతో ఇది తన గౌరవంగా భావిస్తున్నట్లు ఆమె ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ పట్ల వెల్కమ్ బ్యాక్ మేడం అంటూ నెటిజన్లు పెద్ద ఎత్తున విషెస్ చెప్తున్నారు. మన సాక్షి గొంతుక కూడా కలెక్టర్ హరి చందన కు శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

## నన్ను చంపేస్తామంటూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి...

### పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే రాజాసింగ్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 14 హైదరాబాద్ చాలా రోజులుగా తనను చంపేస్తామంటూ తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ పై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మంగళ్ హాట్ పోలీసులకు శనివారం బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఫిర్యాదు చేశారు. జిహెచ్ఎంసి మేయర్ కు బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే నిందితుడిని పట్టుకున్నారని అనంతరం కోర్టులో హాజరు పరిచారని ఆయన గుర్తు చేశారు. కానీ నా ఫిర్యాదు పై పోలీసులు స్పందించడం లేదని తనను హత్య చేస్తామని బెదిరింపులకు పాల్పడిన వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని పోలీసులను రాజాసింగ్ నిలదీశారు. విచారణ చేయవలసిన పోలీసులు కాలయాపన చేస్తున్నారని తన ఫిర్యాదు పై పట్టించుకోవడంలేదని ఆయన మీడియా ముందు వాపోయారు. ఈ విషయమై మై డి జి పి కి కలిసి ఫిర్యాదు చేస్తానని ఆయన అన్నారు.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 14 గ్రేటర్ మున్సిపల్ పరిధిలోని 19వ డివిజన్ గాంధీనగర్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శనివారం గాంధీనగర్ లో కల్లెపెల్లి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా నాయకుల సమావేశం వచ్చేనెల జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించుటకై సమావేశం పెట్టారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గంగారపు మల్లన్న మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ్ మాదాసి స్వామి మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శిలు కన్నబోయిన ప్రమోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హాజరయ్యారు, ఈ సందర్భంగా మల్లన్న మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటా లు చేశామన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి వచ్చేనెల జులై 7న 31 ఏండ్లు అవుతున్న సందర్భంగా జిల్లాలో డివిజన్ మరియు మండల,పట్టణ,గ్రామాలలో వాడలల్లో దళితుల కాలనీలో ఆవిర్భా దినోత్సవం జరుపుకోవాల్సిందిగా తెలిపారు అదే విధంగా దళితుల కాలనీలోని ఏ ఏ ప్రాంతంలోనైనా ఎమ్మార్పీఎస్ జెండా గద్దె లేని చోట్ల,కొత్తగా ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మానాలు చేపట్టాలని సూచించారు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జులై 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభ ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని తెలిపారు, కావున మాదిగ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మల్లన్న మాదిగ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బర్ల ప్రసాద్, ఇనిగాల దశరథం,కాసారపు రాము,దేవరకొండ నాగరాజు, ఒంటెల మింటు,మైకేల్ స్టీవెన్, నేరెళ్ల సురేష్,మిట్టపల్లి శంకర్, ఐలపాక అర్జున్,గోల్కొండ చందర్,ఒంటెల చింటూ, గోల్కొండ కుమార్,దేవరకొండ చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.



# బండారి యస్ రాజుకు ఘనంగా సన్మానం

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయ భాస్కర్ జూన్ 14 (మన సాక్షి గొంతు క)స్వేరో మాజీ జిల్లా అధ్యక్షులు వేమన్న గారి ఆధ్వర్యంలో ఐజ మండలం కేంద్రంగద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బండారి యస్ రాజు గారు బహుజన సామాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు గా ఎన్నికైనందుకుగాను సన్నిహితులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించి స్వీట్ పంచారు. బహుజన సిద్ధాంతాన్ని మహనీయుల ఆశయాలను సమాజానికి చెప్పి చైతన్యం చేసి దేశంలో 90 శాతం ఉన్న బహుజన పాలకులుగా మార్చి అసెంబ్లీ పార్లమెంటుకు పంపడమే లక్ష్యంగా గద్వాల నియోజకవర్గంలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు రాబోయే పంచాయితీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో అభ్యర్థులును నిర్ణయించి వారి గెలుపు కృషి చేస్తామన్నారు.గద్వాల నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతి గ్రామానికి తీసుకెలుతామాన్నారు. ఈ కార్యక్రమంలో ,హెచ్ ఎమ్ నర్సింహులు,కార్తీక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

గద్వాల జిల్లా ప్రతినిధి విజయ భాస్కర్ జూన్ 14 (మన సాక్షి గొంతుక)జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్ సమావేశంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా గత నెల మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు నాడు దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల రిత్యా సమ్మె వాయిదా వేశామని, జూలై 9 2025 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు కరైతులను భూముల నుండి వెళ్లగొట్టి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బడ్జెట్లో నిధులలో కోతలు విధిస్తున్నారని విమర్శించారు. జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు కూడా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు సమావేశంలో సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఈశ్వర్ పాల్గొన్నారు ధన్యవాదాలతో ఉప్పేర్ నరసింహ జిల్లా ఉపాధ్యక్షుడు జోగులాంబ గద్వాల జిల్లా

# రైతు రక్షణ పర్యావరణ హితమే లక్ష్యం గా నూతన విత్తన చట్టం రుపోదించాలి





మనస్సాక్షి గొంతుక /న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్ విత్తన చట్టం ముసాయిదా పై అభిప్రాయ సేకరణ లోతెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే నూతన విత్తన చట్టం రైతులు రక్షణ పర్యావరణ హితం ప్రధాన లక్ష్యం గా ఉండాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రాష్ట్ర విత్తన చట్టం ముసాయిదా పై అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, సభ్యులు భూమి సునీల్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు జిల్లా వ్యవసాయ అధికారులు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశం లోనే విత్తన భాండాగారం ఉందని కానీ కంపెనీలకు విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు రక్షణ లేదు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతా ఉంటే 20 లక్షల క్వింటాలు విత్తనాలు అవసరం ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర అవసరాలకు మించి విత్తనాలు తయారీ ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు అనేక సంవత్సరాల నుంచి సమగ్ర విత్తన చట్టం లేకపోవడం మూలంగా లక్షల ఎకరాల్లో పంటలు నకిలీ విత్తనాల వల్ల దెబ్బతిని రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు నియంత్రణ కోసం సమగ్ర విత్తన చట్టం రూపొందించాలని అన్నారు ఒకనాడు రైతు తన పంట ఉత్పత్తి నుంచి విత్తనాలు తయారీ నుంచి 1990 వరకు ప్రభుత్వాలు విత్తనాలపై ఆధారపడి వ్యవసాయం ముందుకు సాగితే 1991 తర్వాత బౌల్ జాతి కంపెనీల ప్రవేశంతో విత్తనాలు తయారీ మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిందని రైతులు నష్టపోతే నష్టపరిహారం పొందే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు ప్రభుత్వాలు నకిలీ విత్తనాలు విక్రయదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పిడి యాక్ట్ నమోదు చేస్తామని ప్రకటించడమే తప్ప ఆచరణలో కఠిన నిబంధనలు లేవని గత పది సంవత్సరాల కాలంలో 991 కల్తీ విత్తనాల కేసులు నమోదైతే ఎంతమంది మీద పీడి యాక్ట్ నమోతు యిందో వివరాలు కూడా లేవని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరు రావాలంటే విత్తనోత్పత్తి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు రైతుల ప్రయోజనాలు పర్యావరణం నూతన విత్తన చట్టం రూపొందాలని చట్టం ఎంత పకడ్బందీగా రూపొందించిన అమలు చేసే అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారి పోతుందని నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ , వ్యవసాయ శాఖ ఫిర్యాదులు కూడా స్వీకరించడం లేదని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు ఆహార పంటలు వాణిజ్య పంటలతో పాటు ఉద్యానవన శాఖ పరిధిలోని పంటలను కూడా సమగ్ర విత్తన విధానంలో భాగం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ తోటల్లో వస్తున్న ఆఫ్ టైం మొక్కలు రైతులు ఆదాయాల గండికోడుతున్నాయని అన్నారు మొక్కజొన్న విత్తన కంపెనీలు తమ ఏజెంట్ లు ద్వారా ఇష్టానుసారం వ్యవహరిస్తు రైతులకు డబ్బులు చెల్లించకుండా మోసపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నకిలీ విత్తనాల సమస్య తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించి సకాలంలో కల్తీ నిర్ధారణ చేయాలని రైతు నష్టపోయిన ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని నష్టపరిహారాన్ని తక్షణమే అందించే విధంగా జిల్లా కలెక్టర్ చైర్మన్గా కమిటీ ఉండాలని సివిల్ కోర్టులు వినియోగదారాల ఫోరం అధిక సమయం వల్ల రైతులు సకాలంలో న్యాయం పొందలేకపోతున్నారని ఫాస్ట్ ట్రాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు జాతి కంపెనీల నుంచి రైతులను రక్షించేందుకు కఠినమైన చట్టాలు ఉండాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న నూతన విత్తనసట్టం దోహదపడాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు విత్తన డీలర్లు తోపాటు రైతులు వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ పాశంగులపాటి చలపతిరావు బేగ్ రోషన్ రాజేష్ ఇమ్మడి గోపాలరావు రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సామాజిక బాధ్యత టీం



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 14 (మన సాక్షి గొంతుక)ఆంజనేయులు తండ్రి పేరు శరణప్ప మాచర్ల గ్రామం గట్టు మండలం ఈయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు మేస్త్రి పని చేసుకుంటూ ఉండేవాడు అనారోగ్య పరిస్థితుల వల్ల మేస్త్రి పని చేయలేక పోవడం తొ కుటుంభం గడవడం కష్టంగా మారింది అని చిన్న కిరాణా డబ్బాను పెట్టుకోవడం జరిగింది అది చెక్క డబ్బా కావడం వాళ్ళ అది కూడా చాలా కాలం క్రితం పెట్టడం వల్ల విరిగిపోయి వర్షం వచ్చినప్పుడు తడిసిపోయి ఉన్న కిరణం సరుకులకు నష్టం జరుగుతుందని తనకు ఒక డబ్బాను కొత్తది చేయించినట్లయితే చిన్న వ్యాపారం చేసుకుని తను కుటుంబాన్ని పోషించుకుంటానని మా సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ ను రిక్వెస్ట్ చేయడం తొ అతనికి మా టీమ్ నుండి ఒక (8l6) సైజ్ గల కొత్త కిరణం షాప్ డబ్బాను (35,000/- రూపాయల విలువగల)ది అందజేయడం జరిగింది



# దళిత రైతులతో కిచ్చెన్న భేటీ


మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ కార్యాలయంలో..కొంగరకుర్దు దళిత రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో కలిసి తమ గోడును కిచ్చెన్నకు వివరించారు.సర్వేనంబర్ 73లో 43ఎకరాల ప్రభుత్వ భూమిని దళితులు 7దశాబ్ధాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే 2009లో హౌసింగ్ బోర్డుకు ఈ భూమిని కేటాయించారని ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకునేందుకు రావటంతో రైతులు అవాక్కైయ్యారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. తమకు ఇచ్చే పరిహారం చెప్పకుండా భూమిని తీసుకోవద్దంటూ కేఎల్ఆర్ కు రైతులు, మహిళలు విజ్ఞప్తి చేశారు.కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తప్పుడు సర్వేనంబర్ తో అగ్రిమెంట్లు చేసుకోవటం జరిగిందని తమకు సంబంధం లేదని లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు

# గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో మాజీ మంత్రి



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మణికొండ మున్సిపాలిటీ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్, అల్కాపురి టౌన్ షిప్ లో జరిగిన గుడ్ మార్నింగ్ మణికొండ వందరోజుల సెలబ్రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి, మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు గుడ్ మార్నింగ్ మణికొండ ప్రోగ్రామ్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం తో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇది చాలా మంచి కార్యక్రమము, ఇలాంటి కార్యక్రమాలు నిరంతర కొనసాగిస్తూ ప్రజలకు చేరువుగా ఉండాలని అన్నారు. అదేవిధంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేపడుతూ రాజేంద్రనగర్ ప్రజల పక్షాన నిలబడదామని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం డిపో నుండి స్పెషల్ దైవదర్శనం టూర్ ప్యాకేజ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం డిపో నుంచి స్పెషల్ దైవదర్శన టూర్ ప్యాకేజీఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతంలోని దైవ దర్శనాలకు వెళ్లే ప్రజలకు శుభవార్త. ఇబ్రహీంపట్నండిపో నుండి ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు . ప్రసిద్ధ దేవాలయాలు అయినటువంటి కీసరగుట్ట, యాదగిరిగుట్ట ,స్వర్ణగిరి ,చెరువుగట్టు, దేవాలయాలను ఒకేరోజు దర్శించుకునే గొప్ప అవకాశం కల్పించారు.27 వ తేదీ నుండి మెట్రో డీలక్స్ లో కేవలం 750 రూపాయలు చెల్లించి ఉదయం 6:00 నుండి బయలుదేరి కీసరగుట్ట దర్శనం 7.15 , తర్వాతబ్రేక్ ఫాస్ట్ ,యాదగిరిగుట్ట దర్శనం 11.30 తర్వాత లంచ్, స్వర్ణ గిరి దర్శనం 15.00 తర్వాత టీ బ్రేక్ ,చెరువుగట్టు దర్శనం 18.00 తర్వాత బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటల వరకు ఇబ్రహీంపట్నం చేరుకునే విధంగా అవకాశం కలదు.ముఖ్యంగా 30 మంది భక్తులు ఉన్నచో వారి దగ్గరికి బస్సు వస్తుందని ఆయన అన్నారు.ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని క్షోరు. సంప్రదించవలసిన నెంబరు 7981745576 అసిస్టెంట్ మేనేజర్.

# వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా 11

# ఏళ్ల మోదీ సర్కార్ పాలన..

## 11 ఏళ్ల మోడీ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిది.



మన సాక్షి గొంతుక/మల్యాల 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు. . భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు అన్నారు.




అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. రాచర్ల రమేష్. కొల్లూరు గంగాధర్. కొడితల రాజయ్య. కెల్లేటి రమేష్. బోట్ల ప్రసాద్. ప్రోగ్రాం కన్వీనర్ బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నేరెళ్ల శ్రవణ్ కుమార్. పిల్లి రాజశేఖర్. బూరుగుపల్లి అనిల్. కోను లక్ష్మణ్. చిన్న సందీప్. కటకం లత. కుక్కేర మల్లేశం. బొమ్మన పరమేష్. పొన్నం సాయి కుమార్. పొన్నగంటి గౌతం. నీలం రవి. సామ మైపాల్ రెడ్డి. రాచర్ల రాములు. బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోనే విద్యార్థులకు బంగారు

# భవిష్యత్తు - ఎంపీ రఘునందన్ రావు




మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ టౌన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్లోక యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించి సత్కరించారు. అనంతరం రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యారంగం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమని పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలంటే నాణ్యమైన విద్య అవసరమని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ఈ లక్ష్యానికి దోహద పడుతుంది అని తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గానికి ఒక ప్రమాణిక విద్యాసంస్థగా శ్లోక స్కూల్ ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని..ఈ సందర్భంగా శ్లోక విద్యాసంస్థల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మరియు బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్, మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, జాపాల సుధాకర్, రాజామౌని రాజు ముదిరాజ్, శివయ్య గౌడ్, బోధ యాదగిరి రెడ్డి, ఓబిసి మూర్చ రాష్ట్ర నాయకులు నీటు శ్రీశైలం గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా దిశ కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు బాలరాజ్, రవి నాయక్, దేవేందర్ నాయక్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించే స్థాయికి వస్తుంది.: కెఎల్ఆర్



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో కేఎల్ఆర్ మాట్లాడుతూ....కార్పొరేట్ విద్యసంస్థల్లోనూ సామాజిక న్యాయం పాటించి పేద పిల్లలకు సైతం ఉచితంగా చదువు చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.తుక్కుగూడ పట్టణంలో శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే గొప్పవ్యక్తులుగా మారేందుకు కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు.ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో మంచి దృక్పథంతో ముందుకు సాగాలని నెగిటివ్ ఆలోచనలు చేయకుండా పాజిటివ్ థింకింగ్ చేయాలని కోరారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం పిల్లలకు నువ్వు ఏదైనా సాధించగలవన్న ధైర్యం ఇవ్వాలని కేఎల్ఆర్ తెలిపారు.గొప్ప భారతదేశంగా మారి ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి మన విద్యార్థులు రావాలని కిచ్చెన్న ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



### తోటమూల ప్రాంతంలో ఘనంగా ప్రారంభమైన

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్

మన సాక్షి గొంతుక /న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు,తల్లిదండ్రులుగంపలగూడెం మండలం తోటమూల ప్రాంతంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన్ ఎడ్యుకేషనల్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేతలు అంజన బాబు,చందు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంబోత్సవ సభా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా గ్రామ పెద్దల ఆద్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ... గంపలగూడెం మండలంలో మునిపెన్నడు లేని విధంగా విద్యార్థులకు వినయ విధేయతలతో పాటు విలువలతో కూడిన ఐఐటి ఫౌండేషన్ కోర్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు.అలాగే పాఠశాలలో పూర్తిస్థాయి క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో అన్ని సబ్జెక్టులలో విద్యార్థులకు ప్రత్యేక చదువులతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా సాధారణ గ్రామీణ ప్రాంత విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించే విధంగా కృషి చేసేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ తమకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.సభా కార్యక్రమం అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులు,స్థానిక పెద్దలు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



### మిర్చి కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించనున్న

## మార్కెట్ కమిటీ చైర్మన్

మనస్సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ ది:16/06/2025 సోమవారం ఉదయం 09-00 గంటలకు మధిర మార్కెట్ యార్డు నందు మిర్చి కొనుగోళు ళ్ళ కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో ప్రారంభించబడుతుంది.కావున యావన్మంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు.ఈ సంవత్సరం రబి ధాన్యాన్ని ప్రభుత్వం తరఫున స్వయం సహాయక సంఘాల ద్వారా మూడు మండలాల్లో 1035 మంది రైతులవద్ద 51207 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేసి సుమారు 12 కోట్ల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడమైనది. ఇదే సందర్భంలో రైతులు పండించిన సన్నధాన్యాన్ని కొనుగోలు చేసి 500 రూపాయల బోనస్ ని కూడా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగినది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడమైనది.ఇదే తరహాలో భవిష్యత్తులో మధిర మార్కెట్ ను అభివృద్ధి చేయడానికి స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ద్వారా గౌరవ వ్యవసాయక శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు సహాయ సహకారాలతో మధిర మార్కెట్ను మరింత అభివృద్ధి చేస్తూ రైతులకు సేవ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ల్ అద్దంకి రవికుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి నిధులి ఇస్తా

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

-ఎమ్మెల్యేని కలిసిన ఆరుట్ల ముదిరాజ్ సంఘం నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:ఆరుట్ల ముదిరాజ్ సంఘ మత్స్యకారులు శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మర్యాద పూర్వకంగా తొర్రుర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆరుట్ల ముదిరాజ్ మత్స్యకార భవనం అసంపూర్తిగా ఉందని తెలిపారు . వెంటనే సానుకూలంగా స్పందించి భవనాన్ని పూర్తి చేయడం కోసం తన నిధుల నుంచి 10 లక్షల రూపాయల మంజూరు చేస్థానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీను ముదిరాజ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్ , గ్రామ శాఖ అధ్యక్షడు రావుల భాషయ్య, కార్యదర్శి దాసరమోని రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి ,గ్రామశాఖ కమిటీ ఉపాధ్యక్షుడు తలారి కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, మత్స్యశాఖ అధ్యక్షుడు తవిటి యాదగిరి, కార్యదర్శి గుడ్డిమల్ల గిరి ,ప్రసాద్ ముదిరాజ్, సంఘ పెద్దలు నూకం లక్ష్మయ్య,కావలి యాదయ్య, బొద్రమోని లక్ష్మయ్య, దాసరమొని అంజయ్య, దసరామోని నాగేష్, కావలి దర్శన్, బుట్టి జంగయ్య పిడుగు నర్సింహ,నుకం శేఖర్,గుడ్డిమల్ల బుచ్చయ్య, డైరెక్టర్ జిలమొని శ్రీనివాస్,డైరెక్టర్ నుకం యాదయ్య ముదిరాజ్ యువజన విభాగ సభ్యుడు రైనా పాండాల శ్రీనివాస్ రావుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన ఓంకారేశ్వర కోదండ రామస్వామి గురు దత్తాత్రేయ స్వామి సప్తమ త్రయాన్నిక జాతర

**-కొంగళ్ళ రాంచంద్రారెడ్డి విమలమ్మ జ్ఞాపకార్థంగా ధ్వజస్తంభ ఇత్తడి కవచ కలశ ప్రతిష్టాపన**






మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో శ్రీ ఓంకారేశ్వర స్వామి శ్రీ కోదండ రామస్వామి గురు దత్తాత్రేయ స్వామి సప్తమ త్రయాన్నిక జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహోత్సవాలలో మొదటి రోజు గణపతి పూజ పుణ్యావాసన అఖండ దీపారాధన శ్రీ ఓంకారేశ్వర స్వామి వారికి జీవ ధ్వజ స్తంభ ఇత్తడి కవచ కలశ ప్రతిష్టాపన మహోత్సవం నంది వనపర్తి గ్రామ వాస్తవ్యుడు శ్రీ కొంగళ్ళ రామచంద్రారెడ్డి విమలమ్మ జ్ఞాపకార్థంగా స్వామివారికి సమర్పించారు. ధ్వజస్తంభం గురువుకు భక్తుడిలాగా దేవుడి ముందర ధ్వజస్తంభం అలాగా రాముడికి ఆంజనేయుడు ఎలా భక్తుడో శ్రీ ఓంకారేశ్వరునికి ధ్వజస్తంభం, అంటే ప్రతి గ్రామ భక్తుడు వచ్చినా రాకున్నా ధ్వజస్తంభం మన హాజరు నమోదు చేస్తుంది. అటువంటి మహత్తర కార్యక్రమం మన గ్రామస్తులకు దక్కాలని చిరకాల కోరిక రామచంద్రారెడ్డి చివరి కోరిక నెరవేర్చిన వారి కుటుంబ సభ్యులు కొంగళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి , వెంకట రెడ్డి , జోగి రెడ్డి , అనూరాధ , తండ్రి కోరికను ఈ విధంగా పరిపూర్ణం చేయడం వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయుర్ ఆరోగ్య ఐశ్వర్య ప్రాప్తి కనిపిస్తూ గ్రామస్తులందరూ అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని వేడుకుంటూ చివరి రోజు అగ్నిగుండాల కార్యక్రమం రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి యొక్క అనుగ్రహం పొందారు. శనివారంతో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పరివార దేవతల సప్తమ త్రయాన్నిక జాతర మహోత్సవాల ముగింపుతో లోకా సమస్త సుఖినోభవంతు సర్వేజనా సుఖినోభవంతు సర్వం శ్రీ ఓంకారేశ్వర స్వామి పాదారవింద అర్పణమస్తు శుభం భూయాత్. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పప్పు వెంకట శివ కుమార్ కాశ్యపన్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బత్తిన శ్రీనివాసరావు, గ్రామస్తులు భక్తజన బృందం పాల్గొన్నారు.



## పిసిసి ప్రధానకార్యదర్శి గా నియమితులైన పేరూరి ప్రసన్నకుమార్ శర్మ కు అభినందనలు తెలిపిన

మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే. హన్మంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం తెలంగాణ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పేరూరి ప్రసన్నకుమార్ శర్మ ను మంచాల మండలం కేంద్రంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీనాకులతో కలిసి ప్రసన్న కుమార్ శర్మ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జేనిగే వెంకటేష్ యాదవ్, మాజీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలం అధ్యక్షుడు ముచ్చర్ల.వెంకటేష్ యాదవ్, చిత్తపూర్ మాజీ సర్పంచ్ జిలమోని సత్తయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజప్ప, మాధగోని జంగయ్య గౌడ్, నేనవత్ శ్రీనివాస్ నాయక్, ఈ సందర్భంగా వెదిరే హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని పార్టీలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన ప్రసన్నకుమార్ శర్మ కృషిని గుర్తించి పీసీసీ ప్రధానకార్యదర్శిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి , పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర మంత్రి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు కి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రారంభమైన సిపిఎం యాచారం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

-పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తున్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మండల రాములు
-తరగతుల నిర్వహణలో మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ
-తరగతుల ప్రారంభ క్లాస్ టీచర్ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
-ఈ రెండు రోజుల క్లాసుల నిర్వహణకు ప్రధానంగా ప్రిన్సిపల్ గా పి అంజయ్య




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు మండల పరిధిలో ఉన్న తమ్మలోనిగూడ శ్రీ సత్యనారాయణ గార్డెన్లో 14,15 రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయిశిక్షణ తరగతుల ప్రారంభమందు పార్టీ జెండా ఆవిష్కరణ పార్టీ సీనియర్ నాయకులు మండల రాములు ఆవిష్కరించారు. అనంతరం శ్రీ సత్యనారాయణ గార్డెన్లో జరిగిన తరగతులలో పార్టీ జిల్లా కార్యదర్శి దేశ, రాష్ట్ర రాజకీయాలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక విధానాల గురించి మాట్లాడారు. జిల్లాలో బలమైన పార్టీ నిర్మాణం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారుఈ తరగతులకు ప్రిన్సిపల్ గా జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య వ్యవహరించారు.మొదటిరోజు రాజకీయ ముసాయిద తీర్మానం క్లాస్ బోధిస్తున్న సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య , రెండవ క్లాసు మతం, మతోన్మాదం ఘట్టాలు క్లాస్ బోధించిన సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి ఈ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ,జిల్లా కమిటీ సభ్యుడు పి అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యుడు పెండ్యాల బ్రహ్మయ్య ,ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యుడు తావునాయక్ ,పెద్దలు జగన్ ,పి వెంకటయ్య ,ఎం జె వినోద్ కుమార్, లాజర్ ,విప్లవ కుమార్, బాలరాజ్ ,పద్మ, యాచారం మండలం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం

జూన్ 14 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వస్తుపుల ముత్తమ్మ కుటుంబ సభ్యులను సిపిఎం పార్టీ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని వారికి అందజేశారు,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి,సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి గునవేణి స్వామి యాదవ్,సిపిఎం నాయకులు నాయిని రాంరెడ్డి,సంఘపాక స్వామి,నోముల మల్లయ్య గౌడ్,నాయిని యాదిరెడ్డి, జమ్ముల శ్రీనివాస్ రెడ్డి,నాయిని కృష్ణారెడ్డి,కొమ్ము ఎల్లయ్య,నాయిని రాజిరెడ్డి, హమీద్,కానుకుంట్ల నర్సయ్య, హైమద్,లోడి గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,



## బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మంద రి పాండును పరామర్శించిన ఎన్ ఎస్ యు ఐ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ గోపలి పవన్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మంద పాండు అన్న శుక్రవారం మధ్యాహ్నం నుండి అనారోగ్యంతో బాధపడుతూ కందుకూర్ లోని నిమ్స్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు. ఆ విషయాన్ని తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోపలి పవన్ కుమార్ హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య గురించి అడిగి తెలుసుకొని తనకు ధైర్యం గా ఉండాలని చెప్పారు.

# రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో టికెట్ ఎస్సీలకే కేటాయించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద దేవి నీ కలిసిన రెడ్లవాడ మాదిగ ఎస్సీ కాలని యువకులు**




మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):గత 78 సంవత్సరాల నుంచి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రేడ్లవాడ గ్రామానికి సర్పంచ్ పదవి ఎస్సీలకు రాకపోవడం చాలా దారుణమని అలాగే గ్రామంలో ఎస్సీల ఓట్లు దాదాపు150నుంచి200 ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ ఎందుకు రావడం లేదో దానికి గల కారణాలేంటో తెలియజేయాలని అంతేకాకుండా వచ్చే సార్వత్రిక సర్పంచ్ ఎలక్షన్లలో రెడ్లవాడ సర్పంచ్ పదవి ఎస్సీలకే కేటాయించాలని రెడ్లవాడ గ్రామ యువకులు జిల్లా,రాకేష్ జిల్లా,ప్రేమ్ మరియు జిల్లా,ప్రవీణ్ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యసారదా దేవి ఐఏఎస్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అంతేకాకుండా ఇందులో భాగంగా త్వరలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కని అలాగే చీఫ్ సెక్రటరీ కలిసి సమస్యలు తెలియజేస్తామని ఈ సందర్భంగా మీడియాతో చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.